విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 1, మార్చి 2025 — 8 పేజీలు

గండికోట ప్రాజెక్టు నిర్వాసితులకు...

పరిహారం చెల్లించాలి

-పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- కలెక్టరేట్ వద్ద ఆందోళనలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కొండాపురం మండలంలోని ఎద్దుల ఈశ్వరరెడ్డి (గండికోట) జలాశయం ముంపు గ్రామాల ప్రజానీకం సర్వస్వం కోల్పోయి, కన్నతల్లి లాంటి ఉన్న ఊరును, ఇళ్ళను, పొలాలను త్యాగం చేయడం మూలాన ఎద్దుల ఈశ్వరరెడ్డి జలాశయం పూర్తి అయి దాదాపు 10 సంవత్సరాలు పూర్తయిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పరిహారం తక్షణం చెల్లించి, పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలాశయం పూర్తి సామర్థ్యం 26.85 టి.యం.సి.ల నీటితో నిండు కుండలా వున్నది. అయితే ఈ జలాశయం కొరకు సర్వం కోల్పోయిన వారికి ఉపశమనం కల్పించే చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాల ఉదాశీన వైఖరి ఆలంబిస్తుందన్నారు. గత ప్రభుత్వం 22 గ్రామాల వారికి 6.75 లక్షల ఉన్న అమౌంటును మేము 10 లక్షలు ఇస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేశారు. కాని 7 గ్రామాల వారికి మాత్రమే ఇచ్చారు. 8వ గ్రామం పెంజ అనంతపురం గ్రామానికి 26 మందికి మాత్రమే ఇచ్చారు. ఇంకా 14 గ్రామాల వారికి 3.25 లక్షలు ఇవ్వవలసి ఉన్నది. దానిని కూటమి ప్రభుత్వం వెంటనే ఇచ్చే విధంగా చూడాలి అన్నారు. 22 గ్రామాలలో అర్హులై ఉండి గెజిట్లో పేరుండి ఇంకా పునరావాసం రాక ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. దయచేసి వారికి వెంటనే పునరావాసం ఇవ్వాలి. రెండవ విడతలో ఏర్పాటైన కాలనీల్లో మౌలిక వసతులు (రోడ్లు, కరెంటు, నీరు, సైడు కాలువలు, అంగన్వాడి కేంద్రాలు, స్కూల్స్) వెంటనే నిర్మించాలి అని డిమాండ్ చేశారు. కొండాపురం మండల హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయం, హైస్కూలు, కాలేజి, యం.ఆర్.ఓ, అఫీసు, యం.పి.డి.ఓ. అఫీసు, పశువుల ఆసుపత్రి, పోలీసు స్టేషన్, బస్టాండు, ఆసుపత్రి వెంటనే నిర్మించాలి అన్నారు. గండికోట ప్రాజెక్టులో భాగంగా ముంపునకు గురి అయిన గ్రామాల్లో ఒకటైన కె. సుగుమంచిపల్లె గ్రామంలో సగం ఊరికి మాత్రమే

-5లో

బడ్జెట్‌లో జిల్లాకు అన్యాయం

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర- కడప రూరల్ : రాష్ట్ర అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ 2025- 26 కేటాయింపుల్లో కడప జిల్లా ప్రజల ఆకాంక్ష ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శించారు. మంత్రి పయ్యావుల కేశవులు 3.2 లక్షల కోట్ల అంచనా వ్యయంతో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో కడప ఉక్కు ఫ్యాక్టరీ ఉసత్తకపోవడం విచారకరమన్నారు. మాటలు మాత్రం నదుల అనుసంధానం, సీమ సస్యశ్యామలం వంటి కబుర్లతో కడుపు నింప లేవన్నారు. అన్నదాత సుఖీభవ రైతుల సంఖ్యకు నిధుల కేటాయింపులో పొంతన లేదన్నారు. యోగి వేమన ఆర్కిటెక్చర్ యూనివర్సిటీలో అభివృద్ధికి, మెడికల్ కాలేజీకి నిధులు కేటాయించక పోవడం విచారకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాయల సీమ పట్ల కడప జిల్లా పట్ల వివక్షత ఉన్నదన్న అపవాదుకు ఆజ్యం పోసే విధంగా ప్రస్తుత బడ్జెట్ కేటాయింపుల్లో స్పష్టమవుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి తిలోదకాలు ఇచ్చే విధంగా ఏ అంటే అమరావతి పి అంటే పోలవరం అనే విధంగా వెనకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తే మరోమారు విభజన ఉద్యమానికి ఆద్యం పోసినట్లు అవుతుందన్నారు.

సమర్థవంతంగా పి4 సర్వే

పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో వేగం.. నాణ్యత రెండూ ముఖ్యం

విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-మదనపల్లె: పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 సర్వేను సమర్థవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మదనపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో నిర్వహిస్తున్న పి4 సర్వే, పిజిఆర్ఎస్ ద్వారా మరియు రీ సర్వే, రెవిన్యూ సదస్సులలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యల

-5లో

రేషన్ పక్కదారిపడితే ఉపేక్షించం

జేసీ అతిథి

విశాలాంధ్ర- పులివెందుల: రేషన్ వినియోగదారులకు నాణ్యమైన బియ్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అలా కాకుండా పక్కదారిపడితే ఉపేక్షించేదిలేదని జేసీ అతిథి హెచ్చరించారు. పులివెందుల పట్టణ పరిధిలోని పౌరసరఫరాల గోదామును శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అక్కడి చక్కెర, బియ్యం, కందిపప్పు సరఫరాపై ఆరా తీశారు. ఇంటి వద్దకు రేషన్ ఆటోలు ఎందుకు తిరగడం లేదని ఎన్ఫోర్స్మెంట్ , తాసిల్దార్ పై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. స్టేజి వన్ నుండి కొన్ని మూటలు సక్రమంగా రావడం లేదని గోదాం డిటి దృష్టికి తీసుకువెళ్లగా బియ్యం సక్రమంగా లేకపోతే వాటిని పరిశీలించి వెంటనే వెనక్కి పంపించాలని ఆదేశించారు. నాణ్యతలేని బియ్యాన్ని ప్రజలకు ఎందుకు ఇస్తున్నారని, ఇలాంటి బియ్యం వచ్చినప్పుడు మా దృష్టికి తీసుకు రావాలని, ఇప్పుడు గోదాంలో ఉన్న బియ్యాన్ని వెనక్కి పంపించాలని గోదాం డిటి నాగరాజుకు సూచించారు.. అనంతరం తాసిల్దార్ నజీర్ అహ్మద్,

-5లో

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు..

గోడలకే పరిమితమా..?

అనుమతులు లేకుండా పచ్చని చెట్లు నరికి వేత

పాఠశాల ఆవరణంలో కరువైన పచ్చదనం

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల పరిధిలోని గుండ్లపల్లి పంచాయతీ లోని గడ్డమీదపల్లె ఎరుకల బిడారి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో గత 25 సంవత్సరాలు నుండి పెంచుకున్న వేప చెట్లు,టేకు చెట్లు, జామాయిలు చెట్లను పెంచుకున్న చెట్లను అదే గ్రామానికి చెందిన కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం శుక్రవారం ఉదయం నరికి అమ్ముకొని జోబులు నింపుకొనే ప్రయత్నం చేశారు, అది చూసిన గ్రామస్తులు మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్, అటవీ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శిలకు సమాచారం చేరావేశారు దింతో అధికారులు ఆ పాఠశాలకు వెల్లి నరికివేసిన చెట్లను పరిశీలించి,చెట్ల నరికిన వ్యక్తుల సమాచారాన్ని గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు

-5లో

'జానమద్ది' ఆశయాలకు అనుగుణంగా

బ్రౌన్ గ్రంథాలయ అభివృద్ధి

విశాలాంధ్ర-కడప వైవీయూ : డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి ఆశయాలకు అనుగుణంగా సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తామని యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయ నిర్మాత డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి 11వ వర్ధంతిని, స్మారకోపన్యాసాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో ముందుగా అతిథులంతా కలసి డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. సభాధ్యక్షులు, వైవీయూ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి కడపకు ఎవరన్నా ప్రముఖులు వస్తున్నారంటే

-5లో

పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి

విశాలాంధ్ర- రాయచోటి: ప్రస్తుత సమాజం లో పరిశోధన లతోనే వైజ్ఞానిక ప్రగతి సాధ్య మవుతుం దని, విద్యార్థులు పరిశోధనలపై దృష్టి పెట్టాలని శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి కోరారు. రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ సందర్భంగా ప్రతి సంవత్స రం ఫిబ్రవరి 28వ తేదీన సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నా మన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరిం గ్ చివరి సంవత్సరం విద్యార్థు లు ఆధునిక టెక్నాలజీతో ఆవిష్కరించిన నూతన నమూనా లను, వాటి పనితీరును తెలుసుకొని విద్యార్థినీ విద్యార్థులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వికాసానికి విజ్ఞాన శాస్త్రం పట్టుకొమ్మలాంటిది

విశాలాంధ్ర- వేంపల్లి: విజ్ఞానశాస్త్రం మానవాళి మనుగడతో పాటు వికాసానికి పట్టుకొమ్మ వంటిదని ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారముగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు భౌతిక, రసాయన శాస్త్ర విభాగాలు, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ సంక్షేమం కోసం, వైజ్ఞానిక శాస్త్ర ప్రాముఖ్యత ను గుర్తించుకొనుటకు, క్రొత్త సాంకేతిక పరిజ్ఞానాల అమలు, సైన్స్ అభివృద్ధికి సంబంధించిన అంశాలను వివరించుటకు ఈ ప్రత్యేక దినాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసినదని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. నాగేంద్ర మాట్లాడుతూ ప్రపంచీకరణ లో ఎదురయ్యే సవాలులలో వాతావరణ మార్పులు, శక్తి సమతుల్య త, ఆహార భద్రత, ఆరోగ్య సంరక్షణ వంటి విషయాల్లో పరిష్కారాల కోసం సైన్స్ యొక్క పరిశోధనలు విస్తృతం కావాలని తెలియజేశారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం వికసించాలి అంటే ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అవగాహన కలిగి పరిశోధనలలో ముందుకు రావాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమం లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేయడం జరిగినది. కార్యక్రమంలో డాక్టర్ సి మల్లేశ్వరమ్మ, డాక్టర్ సతీష్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.

పోలీసు శాఖ అంకితభావంతో పని చేశారు

విశాలాంధ్ర- రాయచోటి: అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వహి స్తూ పోలీస్ శాఖ గుర్తించుకునే విధంగా అంకితభావంతో ఏఎస్ఐ వెంకటేశ్వరరావు పనిచేశారని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కొనియాడారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏఎస్ఐ వెంకటేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా పోలీస్ యంత్రాంగం ఆత్మీయ వీడ్కోల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏఎస్ఐ వెంకటేశ్వరరావు 1987 నుండి ఏఆర్ కానిస్టేబుల్ గా విధుల్లో చేరి అప్పటినుంచి పలుచోట్ల పనిచేస్తూ తన విధి బాధ్యతలతో నిక్కచ్చిగా నిజాయితీగా అంకితభావంతో తన సర్వీసులో ఉన్నతాధికారుల మన్ననలు పొందారని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో బి.కృష్ణుడు, ఇన్స్పెక్టర్ తులసీరామ్, పోలీస్ శాఖ అధికారులు పోలీసులు ప్రసంగించారు. అనంతరం వెంకటేశ్వర రావును ఘనంగా సన్మానించారు.

శ్రీచైతన్య హైస్కూల్‌లో విజ్ఞాన మేళా

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె శ్రీ చైతన్య హై స్కూల్ లో శుక్రవారం విజ్ఞాన మేళా కార్యక్రమాన్ని ఉత్సాహ భరితంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రయోగాత్మక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, సౌర శక్తి, విద్యుత్ ఉత్పత్తి, రోబోటిక్స్, జల సంరక్షణ, ఆరోగ్య శాస్త్రం, భౌతికశాస్త్ర ప్రయోగాలు, భూగర్భ విశ్లేషణ, భవిష్యత్తు టెక్నాలజీలి వంటి అనేక ప్రాజెక్టులను రూపొందించారు. ఈ ప్రదర్శన విద్యార్థుల సృజనాత్మకతను, పరిశోధనా మనస్తత్వాన్ని ప్రదర్శించే వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి, వారి ప్రతిభను ప్రశంసించారు. ఆయన తన ప్రసంగంలో భారతీయ శాస్త్రవేత్త, భౌతికశాస్త్ర నోబెల్ విజేత సర్ సి.వి. రామన్‌లి గారి విశేషాలను విద్యార్థులకు గుర్తు చేశారు. రామన్ గారి కృషి వల్లే లిరామన్ ఎఫెక్ట్‌లి అనే కొత్త ఆవిష్కరణ ద్వారా ప్రపం చానికి భారతదేశ ప్రతిభ ను చాటగలిగామన్నారు. శాస్త్ర పరిశోధనలలో ఆసక్తి పెంచుకోవాలని, నూతన ఆవిష్కరణలతో దేశ అభివృద్ధికి సహకరించాలనిలి విద్యార్థులను ఉద్బోధిం చారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శనం అందించగా, విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి, ప్రశంసలు కురిపించారు. విద్యార్థులు తమ స్వంత ఆలోచనలతో ప్రాజెక్టులను రూపొం దించి, విజ్ఞానం అనేది అన్వేషణ ద్వారా విస్తరించ వచ్చని నిరూపించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో సహాయ పడింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర- రాయచోటి: ఆప్కాస్ విధా నం రద్దు చేసి మున్సిపల్ కార్మికులు చేస్తున్న పనిని ప్రైవేటు ఏజెన్సీలకు అప్ప గించాలని మంత్రివర్గం చేసిన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వర్రి సురేష్ కుమార్, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వ నాథ్ నాయక్, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్య దర్శి విశ్వనాథ్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుదీర్ కుమార్, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుమిత్రమ్మ, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా అధ్యక్షుడు పందుగోల మణి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కుల వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముబారక్, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవా, తిరుమల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మదనపల్లి మున్సిపాలిటీ కార్యదర్శి నాగరాజు, ఇంద్రాణి పృథ్వీ రాజ్, ఓబులేసు, నందు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల అమలు ఆలోచన విరమించుకోవాలి

విశాలాంధ్ర -బద్వేలు : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కై రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో జేవీ భవనం నందు కార్మికులతో సమా వేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్, మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సంస్థలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు ఆయా సంస్థలు ఆప్కాస్ కు చెల్లిస్తే అక్కడి నుంచి నేరుగా ఒకటో తేదీని సకాలంలో జీతాలు చెల్లించడం జరుగు తున్నదని ఆప్కోస్‌ను రద్దు చేస్తే ఏజెన్సీలు సక్రమంగా జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడం రికార్డుల్లో ఉన్నట్లుగా జీతం ఇవ్వకుండా కోత విధించడం వంటివి చేస్తున్నారని భావించిన గత ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికి ఆప్కాస్ ను తీసుకొచ్చిందని గుర్తు చేశారు. .ఆప్కాస్ రద్దు చేయాల్సి వస్తే అంతకంటే మెరుగైన ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించాలని కోరారు.మున్సిపల్ కార్మికులతో గత ప్రభుత్వ సమ్మె కాలంలో అగ్రిమెంట్ ప్రకారం చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న ఎన్కాష్మెంట్ సరెండర్ లీవులు మూడు డిఏలు ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికంగా మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచి ఏడాదికాలంగా మరణించిన రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించి 62 సంవత్స రాల రిటైర్మెంట్ వయసు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు నర సింహులు గురయ్యా నరసయ్య వెంకటేష్ శ్రీనివాస రాజు హరి పెంచలయ్య కార్మికులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట

విశాలాంధ్ర- అట్లూరు: సంక్షేమానికి పెద్దపీట వేసే విధంగా, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు జరిగాయని నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు. సూర్య నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం చరవాణిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏపి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ స్వర్ణాంధ్ర దిశగా బలంగా పడుతున్న అడుగుల సవ్వడిలా వుందన్నారు.అభివృద్ధి బాటలో ప్రారంభించిన పునః ప్రారంభ సన్నాహాల సంబరాన్ని కళ్ళకు కట్టినట్లు ఆశలు రేకెత్తించిందని చెప్పారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి సారిగా ప్రవేశ పెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్ భవిష్య త్తును భేషుగ్గా తీర్చుకునే అవకాశం ఉందని చెప్పారు. దేశానికే అన్న పూర్ణంగా పేరు తెచ్చిపెట్టిన రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయ రంగానికి రూ 48 వేలకోట్లు కేటాయించడం ద్వారా కూటమి ప్రభుత్వ ప్రాథమ్యాలలో రైతన్నల సంక్షేమం మొదటనే సంకేతాన్ని ఆర్థిక మంత్రి అందజేశారని చెప్పారు.

నూతన భవన నిర్మాణం కోసం విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ కి వెళ్లే వంద అడుగుల దారిలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణం కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంచర్ల సర్వోత్తం రెడ్డి 10 వేల రూపాయలు సర్వోత్తం రెడ్డి, వైసీపీ రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓతూరు రసూల్ ల చేతులమీదుగా శు క్రవారం స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు కి అందజేశారు. అలాగే రవణప్ప సత్రం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం 5 వేల రూపాయలు విరాళంగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రావు చేతులమీదుగా రాజు కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవలను విస్తృతం చేసేందుకు ప్రతిఒక్కరు సహాయ సహకారాలు అందించ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా దాతలకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

పక్షవాతానికి అందుబాటులో అత్యాధునిక ఇంజక్షన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరం లోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న జగదీష్ న్యూరో కేర్ లో దీర్ఘకాలిక నొప్పులకు ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, పక్షవా తం వచ్చిన వెంటనే రెండు మూడు గంటల్లో నివారించేందుకు ఎమర్జెన్సీ ఇంజక్షన్ త్రాంబో లైసిన్ అందుబాటులో ఉందని ప్రముఖ న్యూరో వైద్యులు డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జగదీష్ న్యూరో కేర్ 12వ వార్షికోత్సవం సందర్భంగా విలేక రుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంతోమంది రక్తం అందక ఇబ్బందులు పడుతూ ఉన్నారని, అలాంటి వారి కోసం వార్షికోత్సవం పురస్కరించుకొని తమ సిబ్బంది, పారా మెడికల్ కలసి 30 మంది రక్తదానం చేశారని పేర్కొన్నారు. ఎమ ర్జెన్సీ యాక్సిడెంట్ కేసుల్లో జగదీష్ న్యూరో కేర్ లో అత్యుత్తమ చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. సిటీ స్కాన్, రేడియాలజిస్ట్ వైద్య సేవలు ఆసుపత్రిలో అందుబాటులో ఉండ డం వల్ల రోగికి వెంటనే చికిత్స అందు తుం దని చెప్పారు. 24 గంటలు అత్యవసర కేసులను చూస్తామని పేర్కొన్నారు. మెరుగైన సేవలు నిరంతరం అందించడానికి ఐసియు స్పెషలిస్ట్ డాక్టర్ హర్షవర్దన్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ క్రాంతి రెడ్డి తోపాటు నిపుణులైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. పక్షవాతంపై ప్రజలకు అవగాహన కల్పించే దుకు కరపత్రాలను పంపిణీ చేస్తున్నామని, హోర్డింగులు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.

వైభవంగా వాలీశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని ఆర్ నడుంపల్లి పంచాయతీ బలసముద్రం సమీపంలోని కొండపైన వెలిసి వున్న శ్రీ వాలీశ్వర స్వామి రథోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది జరిగింది. ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు అర్చనలు చేశారు కర్ణాటక రాష్ట్రం నుండి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు రూరల్ సీఐ సత్యనారాయణ ఎస్సై రవీంద్ర ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు

కలెక్టర్‌ను కలిసిన శ్రీరామ్ చినబాబు

విశాలాంధ్ర-మదనపల్లె : రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశానికిగాను శుక్రవారం మదనపల్లెకు విచ్చిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కాసేపు చర్చించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ యువ అధికారుల పనితీరుతో జిల్లాలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కితాబిచ్చారు. టి.కృష్ణప్ప నాయుడు (టికేఎన్), మల్లెం ప్రకాష్ నాయుడు, మహబూబ్ ఖాన్, మోడెం శివకుమార్ జిల్లా కలెక్టరును కలిసిన వారిలో ఉన్నారు.

పీపల్ ట్రీ స్కూల్ నందు జాతీయ విజ్ఞాన దినోత్సవం

విశాలాంధ్ర- పీలేరు : జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని పీపల్ ట్రీ స్కూల్ నందు శుక్రవారం సైన్స్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు విభిన్న శాస్త్రీయ కార్యక్రమాలను ఆర్గనైజ్ చేసి, శాస్త్రీయ అవగాహనను పెంచుకునేందుకు అవకాశాలు అందించారు. ఈ సందర్భంగా శాస్త్రీయ ప్రదర్శనలను, మోడల్ ప్రదర్శనలు, పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు రోబోటిక్స్, సృష్టి శాస్త్రం, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం మరియు జీవశాస్త్రం సంబంధిత ప్రదర్శనలు పెట్టి, వారి విజ్ఞానం మరియు ఆవిష్కరణలతో అందరిని ఆకర్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు మరియు యాజమాన్యం పాల్గొన్నారు.

వార్షిక బడ్జెట్ సమగ్ర అభివృద్ధికి కొత్త దిశ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ సమగ్ర అభివృద్ధికి కొత్త దిశ అని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో మాదాసు మురళీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తూ వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, మహిళా సంక్షేమం, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, హౌసింగ్ వంటి కీలక రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పాఠశాల విద్యాశాఖకు నిధులు కేటాయించడమే కాక ఉచిత విద్యుత్ అందించడం పేద విధ్యార్ధులకు విద్యను ప్రోత్సహించడమేనన్నారు.

రెవెన్యూ అధికారులపై దాడి చేసిన నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లె : అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులపై దాడి చేసిన కబ్జాదారుడిని శుక్రవారం మదనపల్లె తాలూకా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు స్థానిక తాలూకా పోలీస్ స్టేషన్లో డిఎస్పీ కొండయ్య నాయుడు నిందితున్ని అరెస్టు చూపిస్తూ వివరాలను మీడియాకు వెల్లడించారు. రెవెన్యూ అధికారులపై ఎవరైనా దాడులకు పాల్పడినా, విధులకు ఆటంకం కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయితే ఉపేక్షించేది లేదని ప్రతి ఒక్కరు చట్టానికి లోబడే వ్యవహరించాలని డిఎస్పీ తెలిపారు. చలపతిని అరెస్టు చేశామని, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని వారిని కోసం గాలిస్తున్నామని, త్వరలో అరెస్ట్ చేసామని డిఎస్పి తెలిపారు.

నేటి నుండి ప్రారంభం కానున్న గంగమ్మ జాతర

చలువ పందిళ్లు, క్యూలైన్లతో భక్తులకు సౌర్యం కల్పించడానికి ఆలయకమిటీ ప్రత్యేక ఏర్పాట్లు

జాతర ఏర్పట్లపై ఆరా తీసిన ఆర్డీఓ శ్రీనివాసులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : నేటి నుండి ప్రారంభంకానున్న గంగజాతరకు చలువ పందిళ్ల, అమ్మవారి దర్శనంకోసం భక్తులకు ఇబ్బందులు కలగకుండా భారీకేడ్ల ద్వారా ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు. జాతరకు వచ్చే మహిళలకు తాత్కాలిక స్నానపుగదులు, త్రాగు నీటి సమస్య పై ఆర్ డబ్ల్యుయస్ అధికారులు, విద్యుత్ సరఫరాపై ట్రాన్స్కో అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు.ఆలయం మొత్తం విద్యుత్ దీపాలతో అలంకరించడంతో కొత్త శోభనెలకొంది.జాతరకు ఇప్పటికే మిఠాయి బండ్లు, చెరకుల బండ్లు, హెూటళ్లు, శీతల పానియాల అంగళ్లు, రంకుల రాట్నాలు . సర్కస్ కోసం ఏర్పాట్లు పూర్తవడంతో జాతర శోభప్రారంభమైందనే చెప్పవచ్చు. శుక్రవారం కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేకాధికారి శ్రీనివాసులు తో కలిసి టీడీపి నాయకులు మదన్ మోహన, పూజారులు చెల్లు గంగరాజులు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అన్నమయ్య ఆర్డీఓ శ్రీనివాసులు జాతర ఏర్పాట్లను పరిశీలించి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనాన్ని పరిశీలించి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనాన్ని కల్పించాలన్నారు.రాయచోటి డిఎస్పీ క్రిష్ణమోహన్, లక్కిరెడ్డిపల్లె సిఐ వెంకటకొండారెడ్డి, ఎస్ఐఐ రవీంద్రబాబు వారి సిబ్బందితో కలిసి ట్రాఫిక్ సమస్య లేకుండా రోడ్డు పరిధిలోని వాహనాలకు అనుమతి లేకుండా బౌండరీ లైన్లను ఏర్పాటు చేశారు. గంగమ్మ దేవత అమ్మవారి అలంకరణకు పెండ్లిమర్రి మండలం బాలయ్యగారిపల్లెకు చెందిన కానాల గంగిరెడ్డి రూ.3 లక్షల ఖర్చుతో ప్రత్యేకంగా అలంకరింపజేస్తున్నారు. ఎద్దుల పోటీల నిర్వాహణ కార్యక్రమం వద్ద ప్రతి సంవత్సరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని గంగిరెడ్డి ఏర్పాటు చేస్తుండడంతో ఆలయ నిర్వాహకులు వారిని అభనందించారు. ఆలయ అర్చకులు చెల్లు వంశకులైన చెల్లు గంగరాజు, దినేష్ యాదవ్ వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తలారీల నిరసన

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు తహసీల్దార్ కార్యాలయంలో తలారీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తలారిల సంఘం అధ్యక్షుడు రత్న శేఖర్ లు మాటలాడుతూ తలారీలు తెల్ల గుడ్డలు వేసుకుని తాహసిల్దార్ కార్యాలయంలో కనపడకూడదని తాహసిల్దార్ భీమేశ్వరరావు తలారిలకు ఆదేశాలు జారీ చేసినట్లు తలారిల సంఘం అధ్యక్షుడు రత్న శేఖర్ తెలిపారు.శుక్రవారం ఉదయాన్నే తాహసిల్దార్ కార్యాలయంలో తలారులు చెత్తాచెదారాన్ని శుభ్రం చేసి కార్యాలయం ఆవరణంలోఉన్న చెట్లను శుభ్రం చేస్తుండగా కార్యాలయంలో ఉన్న తాహసిల్దార్ బయటికి వచ్చి తలారులు తెల్ల గుడ్డలు వేసుకుని కార్యాలయానికి వచ్చి వెళుతుంటారే తప్ప కార్యాలయము పనులు పట్టించుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తలారులు తెలిపారు. ఇందుకు తాము విధులు నిర్వహిస్తున్న కూడా తహసీల్దార్ ఇలా మాట్లాడడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. తలారీలంటే రెవెన్యూ శాఖకు వెన్నుముకలాంటి వారిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు ఆదినారాయణ రెడ్డప్పతోపాటు మండలంలో ఉన్న వీఆర్ఏలందరూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.వారితో పాటు తలారిలో నాగరాజా ధనలక్ష్మి మాధవి ఆంజనేయులు మురళి నాగేంద్ర ఎం నాగరాజా రాజశ్రీ వాసు హరినాథ్ మదర్ సాహెబ్లు పాల్గొన్నట్లు తలారిల సంఘం అధ్యక్షుడు రత్నశేఖర్ తెలిపారు

తహసీల్దార్ వివరణ : ఈ విషయంగా తహసీల్దార్ కు విశాలాంధ్ర వివరణ కోరగా ప్రభుత్వవిధులు సక్రమంగా నిర్వహించకుండా, విధుల పట్ల అలసత్వం వహిస్తే తాము సహించేది లేదని, తలారీలు తమ, తమ విధులు నిర్వహించలేగానీ ఇలా నిరసనలు చేయకూడదని అయన వివరణ ఇచ్చారు.

గండికోట ప్రాజెక్ట్ ముంపు బాధితుల

సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల సర్వస్వం కోల్పోయిన ముంపు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. గండికోట ప్రాజెక్ట్ ముంపు బాధితుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదిన కొండాపురంలో సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సదస్సులో 28వ తేదిన జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం రోజు సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, వెంకటరమణల ఆధ్వర్యంలో కొండాపురం నుండి నిర్వాసితులు కలెక్టర్ కార్యాలయం ముట్టడికి బయలుదేరారు. ఈ కార్యక్రమంనకు సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎం.సుబ్బారెడ్డిలు మద్దతు పలికారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్న, ప్రభుత్వాలు మారుతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వారి బ్రతుకులు మాత్రం రోజురోజుకు దీన స్థితికి చేరుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పునరావాసా ప్యాకేజీ అందజేయాలని, పునరావాస కాలనీలలో మౌళిక వసతులు పూర్తి చేయాలని, అన్ని అర్హతలు ఉన్న నేటికి సోషియో ఎకనామిక్ జాబితాలో పేర్లు నమోదు కాని వారి వివరాలు వెంటనే నమోదు చేయాలని, ఉపాధి కోసం ఈ ప్రాంతంలో చిన్న పరిశ్రమ ఏర్పాటుచేయాలని, ప్రతి కుటుంబంనకు భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

వైభవంగా గజోత్సవము - ఘనంగా పుష్పరథోత్సవం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : పుణ్యక్షేత్రమైన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయంలో 25.2.2025నుండి 1.3.2025 తేదీ వరకు అంగరంగ వైభవంగా బ్రహ్మంగారి ఆలయంలో మహాశివరాత్రి కళ్యాణ మహెూత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు సుప్రభాత సేవలు అభిషేకాలు నామ సంకీర్తనం ఉపనిషత్తులు, పారాయణం కార్యక్రమాలతో పాటు ప్రత్యేకంగా ఆలయ ఫిట్ పర్సన్, శంకర్ బాలాజీ పర్యవేక్షణలో దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే శుక్రవారం తెల్లవారుజాము నుండి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సుప్రభాతం నామ సంకీర్తనంఉపనిషత్ పారాయణం

బలిహరణం ఏడు గంటలకు అభిషేకం, సహస్ర నామార్చన 10 గంటలకు నిత్య హెూమం, వాస్తు హెూమం, బలిహరణ గజోత్సవము మధ్యాహ్నం మహా ప్రసాదం వినియోగం రాత్రి 9 గంటలకు పుష్పరదోత్సవము బ్రహ్మంగారిగోవింద మాంభ ఊరేగింపుతో గ్రామోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్ణయించారు భక్తులకు మహా ప్రసాదం వినియోగించారు. ఈ కార్యక్రమానికి దివంగత మఠాధిపతులు కుమారులు కుటుంబ సభ్యులు,అన్ని శాఖల అధికారులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొని మహాశివరాత్రి కళ్యాణాన్ని ముగించారు.

నారాయణ స్కూల్‌లో ఘనంగా సైన్స్‌ఫెయిర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న నారాయణ స్కూల్ నందు ప్రిన్సిపల్ గీతా ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏజీఎం కిరణ్ కుమార్, ఈ కిడ్స్ ఆర్ అండ్ డి రూపోష్ మేడమ్, హైస్కూల్ ఆర్ అండ్ డి నరేష్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థు ల్లో వైజ్ఞానిక విద్యను పెంపొందించుకోవడానికి ఇటువం టి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతా యన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తాము రెడీ చేసిన వైజ్ఞాని క ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగినది. విద్యార్థుల్లో వైజ్ఞానిక పరిజ్ఞానా న్ని పెంపొందించడానికి నారాయణ స్కూల్ యాజమా న్యం ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ బ్రాంచ్ స్కూల్ టీచర్లు, విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

చైతన్య పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధి లోని ఆర్టీవో కార్యాలయం సమీపంలోగల చైతన్య పాఠశా లలో శుక్రవారం జాతీయ సైన్సు దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎమ్ రమణయ్య పాల్గొని విద్యార్థులను భవిష్యత్‌లో భావితరాల కు ఉపయోగపడేలా మరిన్ని ప్రాజెక్టులు తయారు చేయాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్లు అపర్ణ, మునిలావణ్యలు విచ్చేశా రు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలిం చిన అనంతరం వారిని అభినందించారు. అలాగే ప్రిన్సిప ల్ కూడా విద్యా ర్థుల అద్భుత ప్రదర్శనలు ప్రశంసిం చారు. కార్యక్రమంలో అకడమిక్ కో ఆర్డినేటర్ మురళీధర్ రావు, డీన్ వరద రాజులు, సైన్సు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

బీరంలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు/ ఖాజీపేట : భారతీయ భౌతిక శాస్త్రవేత్త సి.వి.రామన్, రామన్ ప్రభావాన్ని కనుగొన్నం దుకు గుర్తుగా నేడు బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవ(సైన్స్ డే) వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. శుక్రవారం బీరం విద్యాసంస్థల అధినేత,కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ జ్ఞానమే శక్తి -శాస్త్రమే కీలకమనిలి జ్ఞానం మరియు అవగాహన ద్వారా వ్యక్తులు, సమాజానికి సైన్స్ ఎలా సాధికారత కల్పిస్తుందో తెలిపారు.మరియు సైన్స్ మానవాళికి ఒక అందమైన బహుమతి అని మనం దానిని వక్రీకరించకూడదని అన్నారు. అలాగే భవిష్యత్తును అంచనా వేయడానికి ఉత్తమ మార్గమే సైన్స్అని, మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడంలో మనం సైన్స్ లో మాత్రమే గణనీయమైన పురోగతి సాధించగలుగు తున్నామన్నారు. మానవ జీవితానికి మరియు సైన్స్ కి అవినాభావ సంబంధం ఉందన్నారు.మరియు సైన్స్ దినోత్సవ వేడుకలో భాగంగా సుబ్బారెడ్డి శవపథ కేక్ కట్ చేయడం జరిగింది. విద్యార్థులను సైన్సు కు సంబంధించిన ప్రశ్నలను అడిగారు.అలాగే ఉపాధ్యాయు లు విద్యార్థులకు సైన్స్ డే యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత,కళాశాల ప్రిన్సిపాల్ హేమ్ చందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి విద్యార్థి సమయాన్ని, అందుబాటు లో ఉన్న వనరులను అంది పుచ్చుకోవాలని విశ్రాంత జిల్లా ఆరోగ్య, విద్యాధికారి డాక్టర్ గుణ శేఖర్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్) మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలలో ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్ రెడ్డి, గంగి రెడ్డి ల అధ్యక్షత న స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులురాజు ఆధ్వర్యంలో పబ్లిక్ పరీక్షలకు హాజరవ బోతున్న 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు విశ్రాంత జిల్లా ఆరోగ్య, విద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ రెడ్డి పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి జయించడం ఎలా అనే అంశం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిం ది. ఈ సందర్భంగా డాక్టర్ గుణశేఖర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తూ లక్ష్య సాధ నకు విశ్లేషణత్మా కమైన ఆలోచన తోడైతే విజయం సాధించడం చాలా సులువు అని, ఉన్న సమయాన్ని, వనరులను సద్వి నియోగం చేసు కొంటూ భావోద్వే గాలను నియాం త్రించు కొంటూ స్వీయ అవగాహన తో తనలోని బలహీనతలను, బలాలుగా మలచుకోవడానికి అవకాశాలను సద్వినియోగం చేసుకొం టూ విద్యార్థి ఎంచుకున్న జీవిత లక్ష్యం వైపు అడుగులు వేస్తే విజయం తథ్యం అన్నారు. పరీక్షల సమయంలో అనవసరం అయిన ఆలోచనలు విడనాడి మనసును అదుపులో పెట్టుకుని తగినంత నిద్ర మరియు పోషకాహారాలు తీసుకొంటూ యోగ, ధ్యానం తో ఒత్తిడి ని జయించవచ్చు అని, ఒత్తిడిని జయిస్తే విజయం సాధించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమం లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పీజీ కోర్స్ వెళుతున్న వైద్యాధికారికి సన్మానం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని పలుగురాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేసే పీజీ కోర్సు చేసేందుకు వెళుతున్న వైద్యాధికారునికి సన్మానం. మనిషిలో పట్టుదల అనేది ఉంటే ఏమైనా సాధించగలరని అందువల్ల ప్రతి ఒక్క ఉద్యోగి తన విధులు పట్ల పట్టుదలతో నిర్వహించాలని బద్వేల్ డివిజన్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ మల్లేష్ అభినందించారు. బ్రహ్మంగారిమఠం మండలం, పలుగురాళ్లపల్లె పీహెచ్సీ వైద్యాధికారి చెన్నకేశవరావ్ ఉన్నత చదువులకై వెళుతున్న సందర్భంగా పలుగురాళ్లపల్లె పిహెచ్సి లో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నకేశవ రావ్ పలుగురాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తూ ఉన్నత చదువులకు ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. పీజీ కోర్సులో రేడియాలజీ డిపార్ట్మెంట్ రావడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. అందుకే ప్రతి ఒక్క ఉద్యోగి తమ విధుల పట్ల అంకిత భావంతో పనిచేస్తే వాటికంతట అవి మనం ముంగిటకు వస్తాయని ఆయన అన్నారు. ఉన్నత విద్యకు వెళుతున్న చెన్నకేశవరావుకు డిప్యూటీ డిఎం&హెచ్ఓ మల్లేష్ అలాగే వైద్య సిబ్బంది పూలమాలలతో, దుస్సాల వులతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి సంపత్ కుమార్, జ్యోత్స్న తదితరులు ప్రసంగించారు. అలాగే టేకురుపేట, బి.కోడూరు, బద్వేలు పీహెచ్సీ డాక్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈ పీరయ్య, సూపర్వైజర్ పుష్పరాజ్, బి. వెంకటేశ్వర్లు, రామతీర్థం, మాధవ, క్రిస్టఫర్, శ్రావణ్ కుమార్,రెడ్డి ప్రసాద్, వెంకట్ రెడ్డి, పలుగురాళ్లపల్లె ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : పుణ్యక్షేత్రమైన జగన్మాత ఈశ్వర్ దేవి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రతిరోజు సుప్రభాత సేవలు అభిషేకాలు కుంకుమార్చనలు గ్రామోత్సవాలతో వైభవంగా ముగిశాయి. అందులో భాగంగానే ఈశ్వరిదేవి ఆలయంలో తులాభారాలు పార్వతి పరమేశ్వరుని కళ్యాణ మహోత్సవం ఆలయ మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వామివారి ఆధ్వర్యంలో దేవస్థానం కార్య నిర్వాహణాధికారి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కార్యక్రమాలను నిర్ణయించి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను లను చేపట్టారు అందులో భాగం గానే శుక్రవారం ప్రత్యేకంగా అభిషేకాలు కుంకు మార్చనలు కార్యక్ర మాలతో పాటు గ్రామోత్సవం కార్యక్రమా న్ని స్థానికుడు డ్రెస్సింగ్ అధినేత, సుంకు సురేష్ ఆయన సతీమణి తో కలిసి జగన్మాత ఈశ్వరిదేవి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకట సుధా సప్లయర్స్ అధినేతలు, భాస్కర్ రెడ్డి ఉమాపతి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మండల కేంద్రంలో గల సాహిత్య డిగ్రీ కళాశాలలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమం ట్రస్ట్ మరియు నేస్తం సేవా సంస్థల ఆధ్వ ర్యంలో శుక్రవారం వ్యాసరచన పోటీలను నిర్వహిం చారు. ఈ పోటీలకు కళాశాల విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ ప్రతినిధి మాలకొండ య్య, నేస్తం సేవ సంస్థ చైర్మన్ కొండారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.చెర్లోపల్లి రోడ్డులోని సాహిత్య డిగ్రీ కళాశాల నుండి 50 మంది విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ విశ్లేషణాత్మక దృక్పథంతో వ్యాసరచన పోటీలకు సిద్ధమయ్యారు.ఈ పోటీలలో "శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానం," "ఆధునిక సాంకేతిక అన్వయం," మరియు "డిజిటల్ యుగంలో విద్యాసాంకేతిక ప్రభావం" అనే రెండు ముఖ్యమైన అంశాలపై విద్యా ర్థులు తమ ఆలోచనలను వ్యాసరచన రూపంలో సమర్పించారు. విద్యార్థుల ఆలోచనా విధానం, పరిశీలనా సామర్థ్యం, విశ్లేషణాత్మక దృక్పథాన్ని ప్రోత్సహించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు అభిప్రాయ పడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ, విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం అభిప్రాయాలను వెలిబుచ్చే అవకాశాన్ని ఇలాంటి పోటీలు కల్పిస్తాయని వివరించారు. కమిటీ సభ్యులు విజేతలను ఎంపిక చేసి, వారిని ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు.

దర్జీలను ఆదుకోవాలి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కాలక్రమంలో నిరాదరణకు గురవుతున్న దర్జీలను (టైలర్లు) రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పురపాలిక పరిధిలోని పలువురు టైలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రపంచ టైలర్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని టైలర్లు స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవనం గడుపుతున్న కుటుంబాలకు పెన్షన్ సౌకర్యా న్ని కల్పించడం ద్వారా ఆర్థిక భరోసాని వ్వాలని వారు డిమాండ్ చేశారు. తాజాగా వస్తున్న మార్పుల నేపథ్యంలో రెడీమేడ్ వస్త్ర వ్యాపారం తమ జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందని వారు గుర్తుచేశా రు. ప్రతినెల పెన్షన్ రూపంలో ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వీరాంజ నేయులు, ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి, ప్రధానకార్యదర్శి టైలర్ శివతో పాటు సన్‌రైజ్ టైలర్, తాజ్ టైలర్, అబ్బాస్ టైలర్, సన్నె టైలర్, సోనీ టైలర్, ప్రతాప్ టైలర్, బాలాజీ టైలర్, ఎస్కెవి టైలర్, రవి టైలర్, సుబ్బారెడ్డి టైలర్, పెద్దనన్నె టైలర్, కార్మిక నాయకులు ఎస్.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లక్కీడ్రా విజేతలను ప్రకటించిన ఆర్టీసీ డిఎం

విశాలాంధ్ర - బద్వేలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బద్వేల్ డిపో నందు ప్రతినెలా నిర్వహించే గిఫ్ట్ స్కీము డ్రాకార్య క్రమం శుక్రవారం బద్వేలు డిపో కంట్రోల్ పాయింట్ వద్ద లక్కీ డ్రా విజేతలనుబద్వేల్ ఆర్టీసీ డిఎం ఎస్టి ఆధ్వర్యంలో ఏడీసీల సమక్షంలో ప్రయాణికులచే మొదటి రెండవ మూడవ బహుమతులను లక్కీ డ్రా ద్వారావిజేతలను ప్రకటించారు మొదటి బహుమతి ఐఎల్ఎన్ రాజు949038 4140 రెండవ బహుమతి డి రఘురాం 9440158599 మూడవ బహుమతి డి ప్రసన్న 9014480422 ఈ గిఫ్ట్ స్కీముల డ్రాలో గెలుపొందిన విజేతల కు రేపు బహుమతుల ప్రధాన కార్యక్రమం ఉంటుం దని ఈ కార్యక్రమానికి ఈ పై ముగ్గురు కచ్చితంగా హాజరు కావాలని ఆయన కోరారు వీరికి ఫోన్ ద్వారా తెలియజేస్తా మని సకాలంలో స్పందించి ఈ కార్యక్ర మానికి వచ్చి మీ బహుమతులు తీసుకోవా లని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో విజిలెన్స్ హెడ్గార్డ్ చర్చి రెడ్డి సిస్టం సూపర్వైజర్ చంద్ర డిఎం ఇ శ్రీనివాసులు కోఆర్డినేటర్ ప్రసాద్ ఎడిసిలు బాబు ఎస్ వి సుబ్బయ్య ఎస్ఎం భాష జి గుర్రయ్య సుందరయ్య ప్రయాణికులు పాల్గొన్నారు.

దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలి: డాక్టర్ తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: కుట్టు మిషన్ ను నమ్ము కుని స్వయం ఉపాధి ద్వారా కొన్ని లక్షలదర్జీల కుటుంబాలు జీవిస్తున్నాయి, ఇందులో మహిళలు ఎక్కువగా వుంటారని, వీరిలో ఎక్కువ మంది దారిద్ర్య రేఖకు దిగువన వుంటారని ,వీరిని ప్రభుత్వం ఆర్ధికంగా ఆదుకోవాలని తులసి రెడ్డి డిమాం డ్ చేశారు. ప్రపంచ ధర్జీల దినం సందర్భంగా వేంపల్లిలోశు క్రవారం కాంగ్రె స్ నాయకులు ధర్జీలు రత్నను, నాయబ్ రసూల్ ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయూత పథకం క్రింద అర్హులైన దర్జీలందరికీ ఏడాదికి రు 10,000 లు ఆర్థిక సాయం చేసే దని, టిడిపి కూటమి ప్రభుత్వం నిలుపుదల చేయడం శోచనీయమని, దీనిని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. సబ్సిడీ ద్వారా ఆధునిక యంత్ర సామాగ్రిని అందించాలని,ఉచితంగా కరెంటు సరఫరా చేయాలని కోరారు. ప్రభుత్వ జీవిత భీమా పథకాలను,ముద్రా రుణాలను దర్జీలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి అలివేలమ్మ,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామ కృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, బండారు వెంకటేష్, ఉత్తన్న, బద్రి, వెంకటేష్, మహబూబ్ బాషా, రవి, రమణ,వేమా రాజా, నాగరాజు, రఫీ, వెంగయ్య, కృష్ణయ్య, మునీర్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే సైన్స్ బొమ్మల రంగోలి, సైన్స్ ప్రదర్శనలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శివప్రసాద్ హాజరై విద్యార్థులు రూపొందించిన వాటిని తిలకించారు. ఈ సందర్భంగా ఆయన బహుమతులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు రామాంజనేయుల రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్ర మాలతో విద్యార్థులలోని సృజనాత్మకతను పెంపొందించవచ్చు నని పేర్కొన్నారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు శశికళ, మురళీమోహన్, వెంకటరమణ, విక్టోరియా రాణి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చెన్రాయుడు స్వామి తిరుణాల

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల పరిధిలోని మడితాడు పంచాయతీ ఉప్పరపల్లి సమీపంలో వెలిసి ఉన్న చెన్రాయుడు స్వామి ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు హోమా లు ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి తిరుణాలను నిర్వాహకులు అత్యంత వైభవంగా జరిపారు. మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో చాందిని బండల కట్టి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా చెక్కభజనలు ఆర్కెస్ట్రా ప్రోగ్రామ్ లు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సుండుపల్లి : మండలంలోని వశిష్ట, చైతన్య పాఠశాలలో శు క్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఇరు పాఠశాల విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టు నమూనాలు తయారు చేసి ప్రదర్శించడం జరి గింది ఆ నమూనాలలో ఉత్తమ ప్రాజెక్టు వర్క్ నమూనాను గుర్తించి విద్యార్థులకు బహుమతులు కరస్పాండెంట్ డాక్టర్ కె. రెడ్డెయ్య రాజు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. రెడ్డెయ్య రాజు మాట్లాడుతు సి వి రామన్ ను స్ఫూర్తి గా తీసుకొని భవిష్యత్తులో గొప్ప సైన్ టిస్టులు గా ఎదగాలని కోరారు.ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాలును మిగతా ఉపాధ్యాయ బృందమును విద్యార్థులను అభినందించారు.

...బ్రౌన్ గ్రంథాలయ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి) 'సి.పి.బ్రౌన్ గ్రంథాలయాన్ని', 'జానమద్ది హనుమచ్ఛాస్త్రి'ని చూడకుండా తిరిగి వెళ్ళేవారు కాదంటే, గ్రంథాల య ప్రశస్తి, జానమద్ది కీర్తి ఏ స్థాయిదో ఊహించవచ్చన్నారు. రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు ఆచార్య పి.ఆర్. హరినాథ్ (మైసూరు), కె.రాజారత్నం ఐజాక్, ఆచార్య పాయసం సుబ్రహ్మణ్య మహర్షి, కందిమల్ల రాజారెడ్డి, కల్లూరు బాలయల్లారెడ్డి, ముడియం కిశోర్, కొత్తపల్లి రామాంజనేయు లు తదితరులు జానమద్దితో ఉన్న అనుబంధాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్ గోవిందరెడ్డి, గోపాల్, డా. తుమ్మలూరు సురేశ్ బాబు, ఆదిమూలం గోపాలకృష్ణయ్య, రమణ, కె.వి.రమణారెడ్డి, బాలరాజేశ్వర రెడ్డి, మధుసూదన రెడ్డి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయ కులు ఎన్.రమేశ్‌రావు, జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు పరిశోధనలపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : చదువు ఎంత ముఖ్యమో పరి శోధన లు చేయాలనే జిజ్ఞాస అంతే ముఖ్యమని, శాస్త్రీయ ఫలాలు ప్రతి సామాన్యుడికి అందాలని గ్లోబల్ పబ్లిక్ స్కూల్ కరస్పాం డెంట్ దాక్షాయిని పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక గ్లోబల్ పబ్లిక్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటా నికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భం గా కరస్పాండెంట్ దాక్షాయిని మాట్లాడుతూ విద్యార్థులలో స్ఫూర్తిని రగిలించి భారతీయ యువ శాస్త్రవేత్తలు గా ఎదుగేం దుకు తోడ్పాటును అందించాలన్నారు.రాబోయే తరం మరిన్ని ఆవిష్కరణలకు సంసిద్ధం కావాలంటే విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల, భౌతిక నియమాల పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ప్రజలకు సైన్స్ ప్రాముఖ్యత, సాంకేతికత వినియోగం, దాని ఉపయో గాలు గురించి అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఉంటుంది అని తెలిపారు.

సమర్థవంతంగా పి4 సర్వే

(మొదటి పేజీ తరువాయి) అర్జీల పరిష్కార ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, వీఆర్ఓలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఉన్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది దిగువన ఉన్న 20 శాతం మందిని దత్తత తీసుకొని పేదరికం నిర్మూలించే దిశగా ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. లబ్ధిదారుల గుర్తింపులో సర్వేను సమర్థవంతంగా కొనసాగించాలి. త్వరితగతిన వందశాతం సర్వే పూర్తి చేయా లని చెప్పారు. అలాగే పిజిఆర్ఎస్ మరియు రెవిన్యూ సదస్సులో అందిన అర్జీలను కూడా నిర్ణీతకాల పరిమితిలోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఇందు లో భాగంగా రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి సమస్యలపై సదస్సుల్లో వచ్చిన మొత్తం అర్జీలు ఎన్ని పరిష్కరించిన ఎన్ని పెండింగ్లో ఉన్నవి ఎన్ని అని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులు అన్నిటిని నాణ్యతతో వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రివర్యులు ఐవీఆర్ఎస్ ద్వారా కూడా ప్రజల స్పందన కూడా తెలుసుకుంటున్నారని, అర్జీల పరిష్కారంలో ఎక్కడా నిర్లక్ష్యం చూపరాదని, నాణ్యతతో పరిష్కరించాలని చెప్పారు.

ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి: మండలంలో ప్రభుత్వ భూములకు తప్పనిసరిగా రక్షణ కల్పించాలన్నారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే ఎలాంటి ఉపేక్ష లేకుండా వెంటనే స్వాధీనం చేసుకోవాలని సూచించారు. కొండల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. ఆక్రమణదారులు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుం టామని కలెక్టర్ హెచ్చరించారు. హౌస్ సైట్స్ పరిశీలన ప్రగతిపై కూడా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసు కున్నారు. సర్వే పక్కాగా చేయాలని, ఒక్కరు కూడా అనర్హులు ఉండరాదన్నారు. ఇందులో ఎవరి ప్రలోభాల కు లోను కారాదని సూచించారు. సమాజంలో పేద వారికి సహాయం చేయడమే ఉద్యోగుల బాధ్యత అని, దీనిని దృష్టిలో ఉంచుకొని తమ వంతు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, తాసిల్దార్ ధనుంజయులు, ఆర్ఐ, తదితరులు పాల్గొన్నారు.

..గోడలకే పరిమితమా..?

(మొదటి పేజీ తరువాయి) లేకుండా చెట్లు నరికి తరలించి విక్రయించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు, చెట్లను నరికినందుకుగాను జరిమానా విధిస్తామని డిఆర్ఓ అన్నారు.మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ వివరణ కోరగా తనకు ఎలాంటి సమాచారం లేదని ఎటువంటి అనుమతులు ఎవరు తీసుకోలేదని ఈ సమాచారాన్ని ఉన్నతాధికారు లకు తెలియజేసి ఈ చర్యకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు, అయితే గత 15 ఏళ్లుగా ఆ పాఠశాల విద్యార్థులు లేక మూసివేసినట్లు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్న నినాదం గోడల పైన, పుస్తకాలలో మాత్రమే ఉంటున్నాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ ఎక్కడ ఉండరావడం కాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

..పరిహారం చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి) పరిహారం చెల్లించి పునరావాసం కల్పించారు. మిగతా సగభాగం ఊరుకు మాత్రం నెంబర్లు వేసి ఇంటికి కొలతలు వేసి అలాగే వదిలిపెట్టారు. వారికి కూడా పరిహారం చెల్లించి పునరావసం కల్పించాలన్నారు. తిమ్మాపురం చెరువుకట్ట క్రింద ఉన్న చిన్నపల్లె గ్రామాన్ని మునక క్రింద తీసుకున్నారు. ఎందుకంటే తిమ్మాపురం చెరువునకు నీరు వస్తే చిన్నపల్లె గ్రామం నీరుతో నిండిపోతుంది. కనుక చిన్నపల్లె గ్రామానికి పూర్తి పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తాళ్ళప్రొదుటూరు, కొండాపురం గ్రామాల్లో ఆనాడు అధికారుల తప్పిదంవలన కొలతలు సరిగా పడనందువలన మరల జీఎన్ఎస్ఎస్ అధికారులతో, కలెక్టర్ పర్మిషన్తో కొలతలు వేయించుకున్న సుమారు ఒక 40 ఇళ్లకు సంబంధించిన పరిహారం అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో గండికోట ప్రాజెక్టు ముంపువాసులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. ఎందుకంటే సర్వం కోల్పోయినారు. కాబట్టి న్యాయం చేయాలన్నారు. ఆందోళన అనంతరం డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడును కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి సుబ్బారెడ్డి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శి కేసీ బాదుల్లా, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి భాస్కర్, సిపిఐ కొండాపురం మండల కార్యదర్శి మనోహర్ బాబు, డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే మునయ్య, ఏఐటియుసి వెంకటరమణ, సుబ్బారావు, ప్రతాపరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి రాజు రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

ఇది సూపర్ బడ్జెట్

విశాలాంధ్ర -ఒంటిమిట్ట: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ చంద్రబాబు సారధ్యంలో భవిష్యత్ స్వర్ణాంధ్ర ప్రదేశ్ ముఖ చిత్రం లో అభివృద్ధికి చెంది ప్రథమ దశ ఇలా ఉండబోతుందని రాష్ట్ర ప్రజలందరికీ ఒక స్పష్టమైన సందేశం ఇచ్చేలా ఉందని రాష్ట్ర కల్లుగీత కార్మిక శాఖ మాజీ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడుకొమరవెంకట నరసయ్య తెలిపారు. తెలియజేస్తున్నాను. గత జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అన్నది ఆమడ దూరంలో కనిపించలేదు. జగన్ రెడ్డి తన హయాంలో ప్రభుత్వపరంగా అభివృద్ధికి చెంది న అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసే విధంగా చర్యలు తీసుకోవడంతో ఈ రాష్ట్రం ఆర్థికంగా 10 లక్షల కోట్ల అప్పులతో దివాలా తీసిందన్నారు. టిడిపి ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభానికి పరిష్కారం చూపే విధంగా ఈ బడ్జెట్ ఉందన్నారు.

బడ్జెట్‌పై హర్షం

విశాలాంధ్ర- సుండుపల్లె: రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కు కేటా యించిన బడ్జెట్ పైన శుక్రవారం టి సుండు పల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు ఓ నాగేశ్వర, ఎస్టి బంజారా సంఘం నాయకులు పవన్ కుమార్ నాయక్ మరియు ఎంఆర్పిఎస్ గౌరవ అధ్యక్షులు వీర నాగయ్య పాల్గొన్నారు.

సిసి రోడ్డు భూమిపూజను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-సుండుపల్లి: మండల తెలుగు దేశం, బిజెపి, జనసేన పార్టీల కార్యక ర్తలకు, నాయకులు మండల కేంద్రంలోని ఆరెమ్మ గుడి దగ్గర, జనార్ధన్ రెడ్డి నగర్ లో సీసీ రోడ్ల నిర్మాణం భూమి పూజ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హాజరుకానున్నట్లు మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కళ్లే రెడ్డెప్ప తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కూటమి నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

..ఉపేక్షించం

(మొదటి పేజీ తరువాయి) ఎన్ఫోర్స్మెంట్ డ్యూటీ, సుధీర్, ఆర్ ఐ లను పిలిచి ప్రజలకు రేషన్ బియ్యాన్ని డోర్ డెలివరీ ఆటోల ద్వారా ఎందుకు చేయించలేదని ఆమె ప్రశ్నించారు. . ప్రతినెల ఎండియూ ఆపరేటర్లకు అకౌంట్లో డబ్బులు పడుతున్నాయి కదా వారు చేయాల్సిన పని వారితో ఎందుకు చేయించలేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి కార్డుదారునికి రేషన్ బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ బియ్యం పక్క దావపడితే ఉపేక్షించేది లేదని మరోమారు హెచ్చరించారు.

పశు వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి.సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్

విశాలాంధ్ర-కడప రూరల్: పశువైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎం.వి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్ లు మాట్లాడుతూ గత 25 రోజులుగా ఫిబ్రవరి 3వ తేదీ నుండి ఈరోజు వరకు పశు వైద్య విద్యార్థులు నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం, మరి ముఖ్యంగా పశుసంవర్ధక శాఖ మాత్యులు కింజరపు అచ్చెన్నాయుడు విద్యార్థుల సమస్యల పట్ల ఏమాత్రం స్పందించకపోవడం దుర్మార్గకరమని, రాష్ట్రంలో శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలో తిరుపతి, ప్రొద్దుటూరు, గన్నవరం, గరివిడి (విజయనగరం జిల్లా) లలో నాలుగు కళాశాల లు ఉన్నవని, 2013 కు ముందు ఇంటర్న్ సిప్ కాలంలో పశు వైద్య విద్యార్థులకు, జనరల్ మెడిసిన్ విద్యార్థులకు స్టైపండు సమానంగా ఉండేదని, 2013 తర్వాత జనరల్ మెడిసిన్ విద్యార్థులకు 25 వేల నుండి 65 వేల వరకు పెరిగిందని, పశువైద్య విద్యార్థులకు 2013 తర్వాత 7 వేల నుండి 12 వేల రూపాయలు లోపే స్టైఫండిస్తున్నారని, జనరల్ మెడిసిన్ విద్యార్థుల కన్నా, పశు వైద్య విద్యార్థులకు కష్టం ఎక్కువ అని, ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం, పశు సంవర్ధక శాఖమంత్రి పశు వైద్య విద్యార్థులతో చర్చలు జరిపి వారు కోరుచున్న న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుటకు పూనుకోవాలని ప్రస్తుతము ఇస్తున్న స్టైపండును పెంచి 25 వేల రూపాయల స్టైపండు ఇవ్వాలని, అదేవిధంగా 2024 సంవత్సరం నవంబరు, డిసెంబరు మాసాల నుండి బకాయిలు పడిన అరియర్స్ స్టైపండును విద్యార్థులకు వెంటనే చెల్లించవలెనని, రాష్ట్రవ్యాప్తంగా వెటర్నరీ కళాశాలలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, ఇతర సిబ్బందిని వెంటనే నియమించవలెనని, రూరల్ లైవ్ స్టాక్ యూనిట్లను అప్ గ్రేడ్ చేసి పశు వైద్యులను నియమించాలి, పశు వైద్య విద్యార్థులు, డిమాండ్ చేస్తున్న న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చవలెనని లేనిపక్షంలో పశు వైద్య విద్యార్థులకు అన్ని విధాలుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అండగా ఉండి వారి సమస్యలు పరిష్కారమయేంతవరకు ఆందోళనలకు, పోరాటాలకు రైతు సంఘం సిద్ధమని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడుకి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సీనియర్ నాయకులు, జిల్లా సహాయ కార్యదర్శి ఈ. బాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

భావితరాలు సైంటిస్టులుగా ఎదగాలి

ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: భావి తరాలకు విద్యార్థి దశ నుండే సైంటిస్టులుగా ఎదగాలని ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచి సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉన్నప్పుడు కొత్తకొత్త ఆవిష్కరణలు రూపొందుతాయని చిన్నచౌకు ఎస్ఐ రాజ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. కడప నగర శివార్లలోని ఢిల్లీ పబ్లిక్ స్కూలులో సైన్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ మాట్లాడుతూ భారతరత్న, భౌతికశాస్త్రంలో నోబెల్ బహు మతి పొందిన మన దేశ దార్శినికుడు సర్ సీవీ రామన్‌ను స్మరించుకుంటూ సైన్స్ విలువను ప్రపంచానికి, విద్యార్థి లోకానికి తెలియజేయ డమే ఈ దినోత్సవ ప్రత్యేకత అన్నారు. ఇలాంటి కార్యక్ర మాలను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యం తీరు అభినందనీయమన్నారు. అనంతరం ముఖ్య అతిథిని పాఠ శాల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాయలసీమకు అన్యాయం చేసిన బడ్జెట్

ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో పెట్టిన మొట్టమొదటి బడ్జెట్లో రాయల సీమకు అన్యాయం జరిగిందని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన గాని భూ విస్తీర్ణం ప్రాతిపదికన గాని 42 శాతం రాష్ట్రంలో భాగంగా ఉన్న రాయలసీమకు కనీసం 15 వేల కోట్ల నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో సాగునీటిపారుదల ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులో అరకొర కేటాయింపులు జరిగాయని విమర్శించారు. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో ఒక్కొక్క జిల్లాకి 3,000, 3,500 కోట్లకు మించి అన్ని రకాలుగా ప్రభుత్వం కేటాయించలేదని, గాలేరునగరికి మాత్రమే 2300 కోట్లు ఇచ్చారన్నారు. కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టుని పునరుద్ధరణకు ఈ ప్రాజెక్టు ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం ఆశ్చర్యకరమన్నారు. జనాభా ప్రాతిపదికన 42 శాతం నిధులను కేటాయించడం ద్వారా ఈ ప్రాంత ప్రజల ఆత్మాభిమానాన్ని నిలబెట్టాలని కోరారు. లేనిపక్షంలో రాయలసీమ ప్రజలు తమ న్యాయమైన వాటా కోసం పోరాటాలకు సిద్ధం కావాలని అదొక్కటే సరైన మార్గం అని విజ్ఞప్తి చేశారు.

ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి

శ్రీ చైతన్యలో ఘనంగా సైన్స్ వేడుకలు

విశాలాంధ్ర-రాజంపేట: ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి పేరు ప్రఖ్యా తలు తీసుకురావాలని రాష్ట్ర ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ అధికారి భానుమూర్తి రాజు, మండల విద్యాశాఖ అధికారి సుబ్బరాయుడు అన్నారు. శు క్రవారం పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో ఏజీఎం రమణయ్య ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర వెంకట రామన్ ఎఫెక్ట్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులు తయారుచేసి ప్రదర్శనలో ఉంచిన వివిధ రకాల సైన్స్ నమూనాలపై ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు సందర్శించారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన రక్త నమూనా పరీక్షలు ప్రతి ఒక్కరినీ అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనూష, కోఆర్డినేటర్ మదన్, డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్య విమర్శకు ఒరవడి దిద్దిన 'రారా'

ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: తెలుగు సాహిత్య లోకంలో 'రారా'గా ప్రసిద్ధులైన రాచమల్లు రామచంద్రారెడ్డి' సంవేదన' తెలుగు త్రైమాసిక పత్రిక సంపాదకులుగా తెలుగు సాహిత్య విమర్శకు నూతన ఒరవడిని దిద్దారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. కడపలో శుక్రవారం కడప రెడ్డి సేవా సమితి వారు రారా 103వ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రారా తన విమర్శతో, అనువాద లతో, పాత్రికేయ రచనలతో తెలుగు సాహి త్యానికి ఎంతో దోహదం చేశారని అన్నారు. కడప రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి మాట్లా డుతూ రారా వీరేశలింగం, గురజాడ, శ్రీశ్రీ వంటి ఉద్దండుల రచనలపై ప్రామాణికమైన విమర్శలు చేశారని, శ్రీశ్రీ ఆయన్ను 'క్రూరమైన విమర్శకుడు' అన్నారని అన్నారు. అధ్యక్షులు డాక్టర్ కుప్పిరెడ్డి నాగిరెడ్డి ప్రసంగిస్తూ రారాకు సన్నిహిత మిత్రులైన గజ్జల మల్లారెడ్డి, కేతు విశ్వనాథరెడ్డి, పుట్టపర్తి, వైసిపి రెడ్డి, సొదుం సోదరుల రచనలను సాహిత్య ప్రమాణాలతో నిగ్గు తేల్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ ఆయన రాసిన కథలు 'అలసిన గుండెలు' అని పేరుతో ప్రచురింపబడ్డా యని, ఇంకా సారస్వత వివేచన, వ్యక్తి స్వాతంత్ర్యం – సమాజ శ్రేయస్సు, రారా లేఖలు, అనువాద సమస్యలు మొదలైన ఎన్నో విలువైన గ్రంథాలను రాశారన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యా యులు కొండా చెంచి రెడ్డి, మాచిరాజు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-బద్వేలు: పట్టణంలోని మహబూబ్ నగర్ లో గల రత్నం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కరస్పాండెంట్ తలారి రత్నం, డైరెక్టర్ తలారి శ్రీనాథ్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యము నకు ముఖ్య అతిథిగా బద్వేలు మండల విద్యాశాఖాధి కారి డి.ప్రమీల విచ్చేసి విద్యార్థులు తయారుచేసిన పలు సైన్స్ నమూనాలను పరిశీలిం చారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుబ్బయ్య, మ్యాథ్స్ టీచర్ ఆంజనేయ రాజు, ఫిజికల్ సైన్స్ టీచర్ మల్లికార్జున రావు తెలుగు పండిట్ హరి క్రిష్ణ, ఉపాధ్యాయనీలు సరోజమ్మ, రమా దేవి, కల్పన, రజియా, జ్యోతి, జిలాని, ప్రసన్న, హసీనా, రాజ కుమారి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను మోసం చేసిన వారిని అరెస్టు చేయాలి

సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ డిమాండ్

విశాలాంధ్ర-జమ్మలమడుగు: కేంద్ర పథకం అయినటు వంటి సిసిడిఓ అనే పేరు చెప్పి నిరుద్యోగ యువతకు నకిలీ ఉద్యోగాలు ఇప్పించి వారిని మోసం చేసిన ఘరానా మోసగాడు కడప నగరానికి చెందిన ఆది రవి అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని సిపిఐ జమ్మల మడుగు కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ సీసీడీవో అనే పథకం పేరు చెప్పి కడప నగరానికి చెందిన ఆది రవి వ్యక్తి దాదాపు 20 మంది పైగా నిరుద్యోగ యువత దగ్గర నాలుగు నుండి ఆరు లక్షల రూపాయలు వసూలు చేసి నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్ తయారు చేయించి వివిధ శాఖలలో దాదాపు 20 మందికి పైగా ఉద్యోగాలు ఇప్పించారని. అయితే సంబంధించిన కమిషనర్ మేము ఎవరికి ఉద్యోగాలు ఇవ్వలేదని ఇవన్నీ నకిలీ ఉద్యోగాలని వారిని తొలగించడం జరిగిందన్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో నిరుద్యోగ యువత మోసపోయినట్టు తెలుస్తుందని దీని వెనుక పెద్ద పెద్ద అధికారుల హస్తం ఉన్నాయని వారు అన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని నష్టపోయినటువంటి బాధితులకు న్యాయం చేయాలని తెలిపారు. ఆదిరవి ఘరానా మోసగాని శిక్షించి అతని వద్ద నుంచి తిరిగి నిరుద్యోగులకు డబ్బులు ఇప్పించాలని కోరారు.

సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల మక్కువ పెరుగుతుంది

విశాలాంధ్ర-ఒంటిమిట్ట: కొత్త మాధవరం లోని సాయి విద్యానికేతన్ హై స్కూల్లో కళా శాల కరస్పాండెంట్ అనుపాటి సుబ్బరాయుడు ప్రిన్సిపాల్ శివ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీ య సైన్స్ దినోత్సవ సందర్భం గా సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు విచ్చేసి మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసులో సైన్స్ పట్ల మక్కువ కలగాలంటే వారిచేతనే సైన్స్ ఫెయిర్ కార్యక్రమాల్లో భాగంగా వివిధ రకాల ప్రాజెక్టులు వారు చేత చేయించినప్పుడే వారికి చిన్న వయసులోనే సైన్స్ పట్ల మక్కువ సమాజం పట్ల అవగాహన ఏర్పడుతుందని మన దేశ గొప్ప సైంటిస్ట్ అయినటువంటి సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ధ్రువీకరించిన రోజు నే జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత దేశంలో జరుపుకోవడం జరుగుతుంది. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు బిజెపి మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు బిజెపి ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరు గంగారెడ్డి బిజెపి నాయకులు గురుజీ వర్మ పేరూరు కొండయ్య టిడిపి నాయకులు మదనమోహన్ రెడ్డి నాగార్జున రోశయ్య విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిట్స్‌లో ఘనంగా నేషనల్ సైన్స్ డే

విశాలాంధ్ర-మదనపల్లె:- మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె నందు నేషనల్ సైన్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో కలశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్. చంద్రశేఖర్, బి.టెక్ ఫస్ట్ ఇయర్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రమోహన్, యెన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్ మరియు డాక్టర్ జగదీష్ బాబు లు సర్ సీవీ రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఆయన ను స్మరించుకున్నారు. కార్యక్రమం లో డాక్టర్ కమల్ బాషా మాట్లాడుతూ ఈ దినము మన భారతీయ వైజ్ఞానిక ప్రతిభ ప్రపంచానికి తెలిసిన రోజు గా పరిగణిస్తామని, వైజ్ఞానిక రంగంలో నొబెల్ అందుకున్న దేశం మనదే అని ఆయన అన్నారు. ఈ ఏడాది 'ప్రపంచ సంక్షేమం కోసం ప్రపంచ సైన్స్' అనే థీమ్‌ను తీసుకున్నారు అని, ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న భారత్ పాత్రను, అంతర్జాతీయ రంగంలో పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది సూచిస్తుంది అని అన్నారు. భారతీయ శాస్త్రవేత్తల ఆవిష్కరణలు, పరిశోధనలు ప్రపంచం ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా కోసం ఈ అంశం ఎంపిక చేశారని ఆయన అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

విశాలాంధ్ర-రామసముద్రం: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధిస్తున్నట్లు చెంబకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు విష్ణుప్రియ తెలిపారు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హై స్కూల్లో జాతీయ సైన్స్ డే నిర్వహించారు ఎర్రబోయినపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఒకటవ తరగతి చదివే చందు విజయదుర్గలు సైన్స్ దినోత్సవం గురించి ఇంగ్లీషులో మాట్లాడి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ గతంలో ప్రైవేటు పాఠశాలల మోజులో పడి విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ మొగ్గు చూపే వాళ్ళని తెలిపారు కానీ నేడు విద్యార్థుల తల్లిదండ్రులలోను చైతన్యం వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వెలుగు చిన్నారులు, వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర- మదనపల్లె : పట్టణం లోని అమ్మచెరువు మిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో ఆర్.సరోజమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు తిరుపతి డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్టర్ సర్వేయర్ వెంకటరత్నం, భర్త ఆర్.శ్రీరాములు చిన్నారులకు, వృద్ధాశ్రమంలోని వృద్ధ మహిళలకు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సరోజమ్మ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం వెలుగు సంస్థ నందు నిర్వహించినందుకు సర్వేయర్ వెంకటరత్నం, ఆర్.శ్రీరాములు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం యం.ఉదయ్ మోహన్ రెడ్డి దాతలను శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి, వార్డెన్ స్వీటీ, వెలుగు సిబ్బంది, చిన్నారులు, వృద్ధులు పాల్గొన్నారు.

గౌతమ్ హైస్కూల్‌లో సైన్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని గౌతమ్ హైస్కూల్లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా విధ్యార్థిని, విధ్యార్థులు 200సైన్స్ ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గౌతమ్ స్కూల్ కరస్పాండెంట్ టి.సుధీర్ నాయుడు మరియు డైరెక్టర్ డా.టి.సి.యం నాయుడు విధ్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రతి విధ్యార్థికి సైంటిఫిక్ టెంపర్ ఉండాలని తెలిపారు. విధ్యార్థుల్లో సృజనాత్మక శక్తి బయటకు రావాలంటే వారిలో సైన్స్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. విధ్యార్థులు సివి రామన్‌ను ఇన్సిరేషన్‌గా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థుల తల్లిదండ్రులు మరియు విధ్యార్థులు ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించారు.

నేడు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కొర్రపాడ్డులోని పాత బస్టాండ్ వద్ద మధ్యాహ్నం 12:30గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కృష్ణాలయం కమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున తమ మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

రాష్ట్ర బడ్జెట్, రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి తోడ్పడేదిగా లేదు

విశాలాంధ్ర-మదనపల్లె: 3.22 లక్షల కోట్ల అంచనా వ్యయంతో ప్రవేశపెట్టిన భారీ రాష్ట్ర బడ్జెట్ రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి తోడ్పడేదిగా లేదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శుక్రవారం తెలిపారు . పైగా లక్షల కోట్లు అదనంగా అప్పు తేబోతున్నారు.మరో 80 వేల కోట్లు ద్రవ్యలోటు ఉంది. దాన్ని పూడ్చుకోడానికి ప్రజలపై అదనపు భారాలు వేసేదిగా ఉంది. పన్ను ఆదాయం 14 వేల కోట్లు, పన్నేతర ఆదాయం 12 వేల కోట్లు పెంచి చూపడం ద్వారా ఇది ప్రజలపై భారాలు పెంచుతుంది లేదా అనుకున్న ఆదాయం రాలేదంటూ పథకాలకు కోతపెట్టే ప్రమాదముంది. అన్ని పథకాలకు కేటాయింపులు చూపడం కోసం ఆచరణాత్మకం కాని ప్రతిపాదనలు చేసినట్లు అనిపిస్తోంది.

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

ప్రజలకు పెను భారంగా మారిన విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల విధింపు గురించి ప్రస్తావించిన మంత్రివర్యులు రాష్ట్రాన్ని పాతికేళ్ళపాటు దోచుకుతినే సెకి ఒప్పందాన్ని రద్దు చేయడం గురించి పల్లెత్తు మాట అనకపోవడం దారుణం. బడ్జెట్‌లో దాదాపు మూడో వంతు మొత్తం 1.02 లక్షల కోట్లు అప్పుపైనే ఆధారపడిన స్థితిలో ఏది ఎంత వరకు ఆచరణకొస్తుందో చెప్పలేని పరిస్థితి. ఒకవైపు అప్పులు, లోటు పెరుగుతున్నా మరోవైపు కార్పొరేట్లకు 20% వయబిలిటీ గ్యాప్ పేరుతో కేటాయించడం ప్రభుత్వం సంపన్నుల కొమ్ము కాస్తున్నదనడానికి నిదర్శనం. గత ప్రభుత్వం కన్నా ఎక్కువగా అప్పుల ఊబి, భారాల మోత తప్పని స్థితిని ప్రభుత్వం తీసుకొస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి భారాలు పడకుండా ఎదుర్కోవాలి కోరారు.

మాజీ ఎమ్మెల్యేను విమర్శించే అర్హత

జనసేన పార్టీ నాగేంద్రకు లేదు - వైసిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను విమర్శించే అర్హత జనసేనపార్టీ తాతంశెట్టి నాగేంద్ర కు లేదు, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడడం నేర్చుకోమని జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ,మాజీ జడ్పిటిసి మారెళ్ళ రాజేశ్వరి, దళిత నాయకులు దామర్ల సిద్దయ్య, డివి రమణ నాగేంద్రను హెచ్చరించారు.శుక్రవారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కులాలకు మతాలకు అతీతంగా కోడూరు పట్టణంలో చిరు వ్యాపారస్తులకు అండగా నిలబడి భరోసా ఇస్తూ తమ సొంత నిధులు 30 లక్షల రూపాయలు గ్రామపంచాయతీకి చెల్లించి సంవత్సరం పాటు చిరు వ్యాపారస్తులు పన్ను కట్టకుండా చేసిన ఘనత ఎమ్మెల్యే దేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలలలోనే చిరు వ్యాపారస్తులను పీడించి డబ్బులు వసూలు చేసి మీకు లొంగని వారిపై అక్రమ కేసులు బలాయించి వారి పొట్ట కొట్టింది మీరు కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చేపట్టిన అనేక అభివృద్ధి పనులు గురించి ఏ చిన్నపిల్లవాడిని అడిగినా పూర్తిగా చెబుతారన్నారు. పగడాల వెంకటేష్ కు స్వయాన తమ్ముడైన మహేష్ భార్యకు మైసూరువారి పల్లి గ్రామం మొత్తం ఆడబిడ్డకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిస్తే ఆడబిడ్డ అని కూడా చూడకుండా తీవ్ర అన్యాయం చేసి మహేష్ ను రక్షించింది మీరు కాదా అని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహం కట్టిస్తే శిలాఫలకంపై ఆయన పేరు తీసేసి మీ పేరు వేసుకోలేదని తీవ్రంగా విమర్శించారు.2008లో రాపూర్ ఘాట్లో జరిగిన బస్సు ప్రమాదంలో 13 మృతి చెందగా 24 గంటల్లోనే మాజీ ఎమ్మెల్యే శ్రమించి ఎక్స్‌గ్రేషియా చెల్లించిన ఘనత మాజీ ఎమ్మెల్యే దే అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న మీరా మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును విమర్శించేది అని నిలదీశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తుమ్మల మత్తయ్య మహిళలు ప్రమీల, మైనార్టీ నాయకురాలు గౌసియా తదితరులు పాల్గొని నాగేంద్ర మాటలను తీవ్రంగా ఖండించారు.

గంగమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ చల్లంగా ఉండాలి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : గంగమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. గంగమ్మ జాతర సందర్భంగా స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబా బత్తిన రెడ్డయ్య లతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు చెల్లు గంగరాజు యాదవ్ ,ప్రత్యేక అధికారి శ్రీనివాసులు వారిని దుశాల వాళ్ళతో సత్కరించి ఆలయ మర్యాదలతో తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, రామాపురం మాజీ మండల అధ్యక్షులు గడికోట ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ సిద్ధిక నాగిరెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ శంకర్ నాయుడు, ఉప సర్పంచులు రాజారెడ్డి ,చిన్నప్ప, వైఎస్ఆర్సిపి నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి , నాగేంద్రబాబు, సభాపతి నాయుడు మధుసూదన్ రెడ్డి, మల్ రెడ్డి, పాల్గొన్నారు.

ఆటో ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- అట్లూరు : అట్లూరు మండలం మన్యం వారి పల్లి గ్రామానికి చెందిన వరికుంట్ల సుబ్బయ్య బుధవారం తన వ్యక్తిగత పనుల మీద బద్వేల్‌కి వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో బైనపల్లి ఆంజనేయ స్వామి గుడి వద్ద ఆటో బోల్తా పడి అక్కడికక్కడే మరణించడం జరిగింది.మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. బద్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

నేటి బాలలే రేపటి విజ్ఞానవేత్తలు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : నేటి బాలలే రేపటి విజ్ఞానవేత్తలని నలంద విద్యానికేతన్ స్కూల్ కరెస్పాండెంట్ బాల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక నలంద పాఠశాలలో సైన్స్ దినోత్సవ సందర్భంగా ఘనంగా సైన్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేటి బాలలే రేపటి విజ్ఞానవేత్తలని కొనియాడారు. సి.వి.రామన్ తన ప్రతిభతో రామన్ ఎఫెక్టు ని కనుగొని, అత్యంత ప్రతిష్ఠ కరమైన నోబెల్ బహుమతిని పొందారన్నారు. అలాంటి వారిలో స్వర్గీయ అబ్దుల్ కలాం, గెలీలియో, జగదీష్ చంద్రబోస్, విక్రమ్ సారాభాయ్ లాంటి మరెందరో శాస్త్రవేత్తలు నూతన పోకడలు కనుగొన్నారని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు కూడా వారి మార్గంలో పయనించి వారి లాగే మరెన్నో పురస్కారాలు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రమణ , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే విజ్ఞానం

విశాలాంధ్ర- నందలూరు : విద్యార్థులు సైన్స్ నేర్చుకోవడం ద్వారా వారి విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని విభ ఏరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బచ్చు జయ భాస్కరరావు పేర్కొన్నారు. శుక్రవారం విభ ఏరుడైట్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల అంశాలను సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయ భాస్కరరావు మాట్లాడుతూ సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ డాక్టర్ బచ్చు దీప్తి, ప్రిన్సిపాల్ చొప్ప సుజాత, ఫైనాన్షియల్ అడ్వైజర్ సుజాతమ్మ, తుమ్మల అమర్నాథ్, ఉపాధ్యాయులు సుజాత, లక్ష్మీ, పద్మావతి, మాధవి, ప్రభాకర్, విజయ్ కుమార్, నరసింహారావు, బలరాం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కోటాలో బ్రాహ్మణులకు అవకాశం కల్పించండి

విశాలాంధ్ర- వేంపల్లి: ఈ నెల 3వ తేదీన విడుదల కానున్న ఎం ఎల్ సి ఎన్నికల నోటిఫికేషన్ లో వచ్చే ఎం ఎల్ సి ఖాళీల కోటాలో బ్రాహ్మణులు కు అవకాశం కల్పించాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ప్రసాదరావు ఒక ప్రకటన లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒకప్పుడు 21మంది బ్రాహ్మణులు శాసన సభ, శాసన మండలి లో సభ్యులుగా ఉండేవారన్నా రు. ఎస్ సి. ఎస్ టి. బి సి లకు ప్రత్యేక రిజర్వేషన్ లు ఉండేదాన ఆయా కులాలలో వ్యక్తులకు అవకాశం ఉండేదని అయితే నేడు ఎన్నికల ఖర్చు భరించే స్థితిలో బ్రాహ్మణులు లేనందున ప్రత్యక ఎన్నికల లో ఎవరు పాల్గొనలేక పోతున్నారన్నారు. ప్రస్తుత సభలో బ్రాహ్మణులు ఎవరు లేరని మేధావి వర్గంగా అందరు అనబడే కులం నేడు సభలలో ఎక్కడ కనబడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి బ్రాహ్మణుల ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని వారిని గుర్తించి వారిలో ఒకరికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

పరిశుభ్రత పాటించాలి:సీఈవో

విశాలాంధ్ర- పులివెందుల: శిల్పారామం లో పచ్చదనం తో పాటు పరిశుభ్రత కూడా కచ్చితంగా పాటించాలని సీఈవో వి స్వామినాయుడు అన్నారు. పట్టణ పరిధిలోని శిల్పారా మం, ఉలిమెల్ల లేక్ లను ఆయన సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురించి చర్చించారు. శిల్పారామంలో పచ్చదనం- పరిశుభ్రత కచ్చితంగా పాటించాలి అని ఆదేశించారు. వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే ఉలిమెల్ల లేక్ నందు సందర్శకుల కోసం ఉచిత రక్షిత త్రాగునీరు (వాటర్ ప్లాంట్), టికెట్ కౌంటర్ నందు బారికేడ్ అక్కడ ఉన్న తాత్కాలిక స్టాఫ్‌కు వారానికి ఒకటి సెలవు మంజూరు చేశారు. దీనితో పాటు ఉలిమెల్ల లేక్ నందు కూడా ప్రతి ఆదివారం అలాగే పండుగ రోజులలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాడానికి ఏర్పాట్లు చేస్తామని శిల్పారామం అధికారులు వివరించారు. కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్, ఏ.ఈ వెంకటసుబ్బయ్య, ఫీల్డ్ సూపర్వైజర్లు ఇస్మాయిల్ సాహెబ్, సుబ్బారావు, ఉలిమెల్ల లేక్ సూపర్ వైజర్ వరప్రసాద్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్రీయ ఆలోచనలే ప్రగతికి బీజాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విద్యార్థిని విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచనలే ప్రగతికి బీజాలు అని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా భారతరత్న సర్ సివి రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమిష్టి విద్యాలయ యాజమాన్యం అధ్వర్యంలో చేపట్టిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు యువ శాస్త్రవేత్తలుగా తయారు కావాలన్నారు. విద్యార్థి దశలోనే పరిశోధనల పట్ల దృష్టి సారించాలన్నారు. సైన్స్ పరిజ్ఞానం వలన ఏటిఎంల ద్వారా 24 గంటలలో ఎప్పుడు డబ్బు కావాలన్నా క్షణాలలో డబ్బులు తీసుకుంటు న్నామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రయోగాలను తిలకించి వాటి ఉపయోగాల గురించి విద్యార్థులను అడిగారు. విద్యార్థులు స్పందించి ఇంగ్లీష్ లో చక్కటి సమాధానాలు చెప్పడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు రూపొందించిన నూతన యాంత్రిక పద్ధతులు సోలార్ విద్యుత్,బిందు సేద్యం, కాలుష్యం లేని పట్టణం వంటి పలు నమూనాలు ఆకట్టుకున్నాయి. విజేతలకు బహు మతులు ప్రదానం చేశారు. సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో సమిష్టి విద్యాలయ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మీ సేవలు చిరస్మరణీయం

పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : దాదాపు 35 సం.ల పాటు అంకిత భావంతో పోలీసు శాఖకు అందించిన సేవలు శాఖ ఎప్పటికీ గుర్తుంచు కుంటుందని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఫిబ్రవరి నెలాఖరున పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధత తో విధులు నిర్వర్తించినందుకు పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమ ణ తరువాత విశ్రాంత జీవితాన్ని కుటుంబంతో ప్రశాం తంగా గడపాలని, ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పదవీ విరమణ పొందినప్పటికీ మీరు పోలీస్ కుటుంబ సభ్యులేనని, ఎలాంటి సమస్య ఉన్నా, ఎప్పుడైనా తన దృష్టికి తెస్తే పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాస రావు, డి.పి.ఓ ఎ.ఓ జ్యోతి, ఆర్.ఐ టైటస్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఈ.సి మెంబర్ ఏడ్రిన్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే : పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవియన్స్ డే' నిర్వహిం చారు.

జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత , స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమ స్యల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకు న్నారు.సిబ్బందికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గాలివీడు: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన గాలివీడులో గౌతం పాఠశాల ,రవిచంద్ర సీనియర్ సెకండరీ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో విద్యార్థులు పలు రకాల సైన్స్ నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈకార్యక్రమానికి మండల వెటర్నరీ డాక్టర్ భాస్కర్ సైన్సు ప్రదర్శనలను తిలకించి, విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలపై అడిగి తెలుసుకుని విద్యార్థులను అభినందించారు. ముందుగా ఆయన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించి, ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రవేత్త రామన్ ఎఫెక్ట్ కనుగుని భౌతిక శాస్త్రంలో ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ బహుమతిని సాధించారని ఆయన కొనియాడారు భారత ఖ్యాతిని నలువైపులా విస్తరింపజేశారని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఏటా ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవం జరుపుకొని విద్యార్థులు తయారుచేసిన వివిధ నమూనాల మోడల్స్ ను ప్రదర్శించడం ఎంతో గర్వకారణంగా పేర్కొన్నారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఆయన అభినందించారు. కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం షిబో ఇమ్మానేయుల్ , సైజూథామస్ ,పాఠశాల ప్రిన్సిపాల్ లిజా జాయ్,సైన్స్ ఉపాధ్యాయులు ఆంజనేయులు,స్వప్న, మీన ,అమ్మాజీ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి సైన్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం స్థానిక అక్కాయపల్లెలో గల వికాస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన సర్ సివి రామన్ సైన్స్ ఎక్స్‌పో-2025కు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ శంషుద్దీన్, సైన్స్ ఎగ్జిబిషన్‌ను కరస్పాండెంట్ హరికృష్ణ తో కలిసి ప్రారంభించారు. ఎంతఊ గంగిరెడ్డి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాష, ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ వీర సుదర్శన్ రెడ్డి, సహదేవ రెడ్డి ముఖ్య అతిథులుగా శుభాకాంక్షలు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి సైన్స్ పై అవగాహన ఉండి ప్రతి ఒక్కరు ఒక సైంటిస్టుగా ఎదగాల న్నారు. అనంతరం విశిష్ట అతిథులు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సైన్స్ ఎక్స్‌పో ను ప్రారంభించారు. అనంతరం విశిష్ట అతిథులు విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్ ను తిలకించారు. ఈ సందర్భంగా డీఈవో సలీం భాష మాట్లాడుతూ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఏర్పాటు చేసిన సర్ సివి రామన్ సైన్స్ ఎక్స్‌పోలో 200 ప్రాజెక్ట్స్ తయారు చేశారని ఇది చాలా గొప్ప విషయ మని అన్నారు. అలాగేసర్ సివి రామన్ భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అని, తన మేధస్సు తో రామన్ ఎఫెక్ట్ ను 1928లో పబ్లిష్ చేశారని దానికి గాను 1930లో సర్ సేవి రామన్ కు నోబెల్ బహుమతి ప్రధానం చేయడం జరిగిన దని తెలిపారు. గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని, క్లాస్ రూమ్స్ లో ప్రశ్నించే మనస్తత్వం డెవలప్ చేసుకోవాలని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానం ఇవ్వాలని కోరారు. ప్రశ్నించే తత్వం స్కూల్, కాలేజ్ స్థాయిలోను విద్యార్థులు అలవర్చుకోవాలని కోరారు. విశిష్ట అతిథులు మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులు తన ఆలోచనలతో ఏర్పాటుచేసిన సైన్స్ ప్రాజెక్ట్స్ చాలా బాగా ఉన్నాయని, సర్ సివి రామన్ అడుగుజాడల్లో నడుస్తూ గొప్ప శాస్త్రవేత్తలుగా, ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ హమీద్, ప్రిన్సిపల్ ఫాతిమా, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర- లింగాల: లింగాల జూనియర్ కళాశాలలో శనివారం నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు తెలిపారు. జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు, ఇప్పట్ల సమీపంలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మహిళల కళాశాల విద్యార్థులు కూడా లింగాల జూనియర్ కళాశాలలోనే పరీక్షలు రాయనున్నారు. రెండు కళాశాలల విద్యార్థులను కలిపి మొదటి సంవత్సరానికి 142 మంది, రెండవ సంవత్సరానికి 120 మంది పరీక్షలకు హాజరవుతారని ఆయన వెల్లడించారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు వంటి వస్తువులను పరీక్షా కేంద్రానికి తీసుకురావద్దని సూచించారు. అలాగే, పరీక్షకు ఉదయం 9 గంటలలోపు హాజరుకావాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబడదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలో క్రమశిక్షణను మరింత పటిష్టంగా పాటించేందుకు ప్రతి గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో నిబంధనలను పాటిస్తూ పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు.

ఎస్పీని కలిసిన భూపేష్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : జిల్లా ఎస్పీ ఈ. జి. అశోక్ కుమార్‌ను జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల జిల్లా ఎస్పీగా అశోక్‌కుమార్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే.

జ్యోతిర్లింగములు దివ్య దర్శనంలో పాల్గొన్న ప్రజా నాయకుడు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రంలోని సాయి నగర్లో ఉన్నటువంటి శివ దర్శన భవనంలో శుక్రవారం ప్రజా నాయకుడు ఆకేపాటి మురళి రెడ్డి ఆలయ నిర్వాహకులు బ్రహ్మకుమారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ద్వాదశ జ్యోతిర్లింగములు దివ్య దర్శనంలో పాల్గొని పూజలు చేశారు. శివ దర్శన భవనంలో ఉన్నటువంటి ప్రాముఖ్యతను తెలిపారు. ఈ దర్శనంలో భాగంగానే శివలింగాల చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు ఎంపీటీసీ నాగా చంద్రశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ గౌస్ బాషా, నాగేశ్వర్ రెడ్డి, ఆలయ నిర్వహణ పాల్గొన్నారు.